క్లుప్తంగా

టీపీసీసీ చీఫ్‌కు సన్మానం



దేవరుప్పుల: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను చౌదూరుకు చెందిన బాషిపాక సోమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌ను సన్మానించి స్వీట్లు అందజేశారు. ఎరుకలి సంఘం రాష్ట్ర నాయకుడు కూతాటి కుమార్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

'కొమ్మూరి'కి జ్ఞాపిక అందజేత



జనగామ: దీపావళి పర్వదినం పురస్కరించుకుని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ తాటి కుమార్ జ్ఞాపికను అందించారు. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రాజమౌళితో కలిసి కుమార్ జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక


యశ్వంత్

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి విజ్జగిరి యశ్వంత్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం సత్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 30న వరంగల్ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడని, వ్యాయామ ఉపాధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, పాఠశాల చైర్‌పర్సన్ సిద్దిలక్ష్మి విద్యార్థికి అభినందనలు తెలిపారు.

యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణకు జనగామ భక్తులు



జనగామ: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో స్వామి వారి స్వాతి నక్షత్రం పురస్కరించుకుని శుక్రవారం జరిగిన గిరిప్రదక్షిణకు జిల్లా నుంచి వందలాది మంది భక్తులు తరలివెళ్లారు. భక్తులు ధర్మపురి శ్రీనివాస్, చింతకింద మల్లేశం, ఆలేటి సిద్దిరాములు, బండ వేణు, నేతి ఉపేందర్, దొంతుల చంద్రమౌళి, కొత్తపల్లి మనోజ్, నవీన్ కుమార్, పెండెం నగేష్, వేముల వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్, జాయ మల్లేశం, పాండు తదితరులు గిరి ప్రదక్షణ చేసి స్వామిని దర్శించుకున్నారు.

సత్కారం



జనగామ: తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్‌గా నియమితులైన తెలంగాణ టీడీపీ నాయకుడు నన్నూరి నర్సిరెడ్డిని నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జ్ రామిని హరీశ్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

టీచర్‌కు..



జనగామ నెహ్రూపార్కు సేయింట్ పాల్స్ స్కూల్‌లో 17 సంవత్సరాలుగా హిందీ పండిట్‌గా పని చేస్తూ, ఇటీవల డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించిన పద్మను హెచ్‌ఎం మరియ జోసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థుల భవిష్యత్‌కు ఆమె అందించిన సేవలను కొనియాడారు.

చేప పిల్లల పంపిణీ



లింగాలఘణపురం: మండలంలోని ఆరు గ్రామాల చెరువుల్లో శుక్రవారం 3.81 లక్షల ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసినట్లు మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రం, బండ్లగూడెం, గుమ్మడవెల్లి, వనపర్తి, వడిచర్ల, కుందారం, నేలపోగులలో చేప పిల్లలను పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది పూర్ణచందర్, చందు, మండల కేంద్రంలో సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి ఉస్తెపు శ్రీనివాసు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

కొడకండ్ల: వ్రతం చేస్తున్న భక్తులు


జనగామ: వేద ఆయుర్వేద ఆస్పత్రిలో..


స్టేషన్‌ఘన్‌పూర్: హనుమకొండలో మానసిక దివ్యాంగులతో ఎమ్మెల్యే కడియం


సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా గురువారం దీపావళి వేడుకలును ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము ఇంట్లో హారతులు తీసుకుని, రాత్రి లక్ష్మీ పూజలు చేపట్టారు. ఇంటి ఆవరణలో తీరొక్క పూలతో అలంకరించారు. దీపావళి నోములు ఉన్నవారు శుక్రవారం నోములు, పూజలు శాస్త్రోక్తంగా చేపట్టారు. ప్రజలు ఉదయం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ల ముంగిళ్లలో దీపాలను వెలిగించి సంబురాలు చేసుకున్నారు. చిన్నా, పెద్ద బాణసంచా కాలుస్తూ వేడుకలు చేసుకోగా సందడి వాతావరణం నెలకొంది. కాగా, దీపావళి పర్వదినం సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండలోని తన నివాసంలో ఎంపీ కడియం కావ్యతో కలిసి మానసిక దివ్యాంగులైన చిన్నారులతో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులకు ఎమ్మెల్యే కడియం స్వయంగా స్వీట్లు అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.


జనగామ: దీపాలతో బాలికలు


చిల్పూరు ఆలయంలో దీపాలు వెలిగించి బాణసంచా కాల్చుతున్న అర్చకులు, భక్తులు


జనగామ: బాణసంచా కాల్చుతున్న కుటుంబం


జనగామ: హారతి తీసుకుంటున్న కుటుంబ సభ్యులు


కొడకండ్ల: కస్తూర్బాలో.. విద్యార్థినులు


జనగామ: దీపాలు వెలిగిస్తున్న చిన్నారులు


ఘన్‌పూర్‌లో లక్ష్మీదేవి పూజలు చేస్తున్న వ్యాపారులు


బచ్చన్నపేటలో పూజ చేస్తున్న మిల్లు యజమానులు


చిన్నారుల నృత్య ప్రదర్శన


చిల్పూరు: మహా సుదర్శన యాగంలో భక్తులు

ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి



బచ్చన్నపేట : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తొందరగా మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని చెప్పారు. లారీలను వెంటనే పంపించాలని సివిల్ సప్లయీస్ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. అలాగే జనాభా గణనను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఏపీఎం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళి



జఫర్‌గఢ్: మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తాటికాయల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు నర్సయ్య, కొమురెల్లి, సారంగం, బాలస్వామి, సింహాద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..



బచ్చన్నపేట: మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మసూద్, బాలకిషన్‌గౌడ్, మహాత్మాచారి, నర్సింగారావు, మల్లారెడ్డి, వేణువందన, శ్రీనివాస్ ఉన్నారు.

కుటుంబ సమగ్ర సర్వే రూట్ మ్యాప్ పరిశీలన


మాట్లాడుతున్న డీఏఓ రామారావు నాయక్


జనగామ: సర్వే నిర్వహిస్తున్న అధికారులు

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తలపెట్టిన కుటుంబ సమగ్ర సర్వే రూట్ మ్యాప్ తయారీని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుశీల పరిశీలించారు. శుక్రవారం మండలంలోని సింగరాజుపల్లి, నీర్మాల తదితర గ్రామాల్లో ఎన్యూమరేటర్లు నిర్దేశిత కుటుంబాల సర్వే చేపట్టేందుకు చేస్తున్న రూట్ మ్యాప్ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. భవిష్యత్‌లో అనేక ప్రయోజనాలకు తోడ్పాటు అందించే సర్వేలో ఇంటి యజమానుల వాస్తవిక వివరాలతో పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. వీరి వెంట తహసీల్దార్ ఎం. మహిపాల్‌రెడ్డి, ఆర్ఐ ఆంథ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేలకు ప్రణాళికలు రూపొందించాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేను సమర్థవంతగా నిర్వహించడానికి ముందుగా ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో సర్వేను పరిశీలించి మాట్లాడారు. ఎంపీడీఓ మల్లికార్జున్, తహసీల్దార్ ప్రకాష్‌రావు, పంచాయతీ కార్యదర్శి నర్సింహాచారి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు ఇళ్ల గుర్తింపు

లింగాలఘణపురం: సమగ్రకుల సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇళ్ల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి ఇళ్ల గుర్తింపుపై ఎన్యూమరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. అనంతరం సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి మండలంలో సమగ్ర కుల సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

పాలకుర్తి టౌన్: ఈనెల 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను విజయవతం చేయాలని డీఆర్‌డీఓ, మండల ప్రత్యేక అధికారి వసంత సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సర్వేపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో 150 ఇళ్లకు ఒక టీంను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆకుల రాములు, ఎంపీఓ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

30వ వార్డులో ఇంటింటి సర్వే ప్రారంభం

జనగామ: పట్టణంలోని 30వ వార్డులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ పరంగా ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు అధికారి బి.శ్రీనివాస్, అంగన వాడీ టీచర్ భారతి, జ్యోత్స్న, ఆర్‌పీ శాంత, ఆశా వర్కర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు


విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాన్ని ఎంచుకుని శ్రద్ధగా చదివి సాధించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మొండ్రాయి ఉన్నత పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు దాతలు రాపాక సోమన్న, ధరావత్ వెంకన్న అందించిన స్పోర్ట్స్ యూనిఫాంలను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తూ ఇటీవల ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేసిందని, నిరుపేద విద్యార్థుల విద్యాభ్యున్నతి కోసం అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు డ్రెస్సులు అందించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ గ్రేస్‌ఖజీయారాణి, హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ కృపారాణి, దాతలు పాల్గొన్నారు.

సంఘం నిర్ణయించిన ధరకు పనిచేయాలి


మాట్లాడుతున్న మధు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రమైన ఘన్‌పూర్‌తో పాటు డివిజన్‌లోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న భవన నిర్మాణ రంగాల కార్మికులు బీఎన్‌ఆర్‌కేఎస్ నిర్ణయించిన నిర్దిష్ట ధరల మేరకు పనిచేయాలని సంఘం రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు అన్నారు. ఘన్‌పూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన భవన నిర్మాణ రంగాల కార్మికుల ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్ణయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. కొందరు ఏపీ, యూపీ, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారన్నారు. అయితే ఇక్కడి స్థానిక కార్మిక సంఘాలు నిర్ణయించిన ధరలకు కాకుండా ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారని, దాంతో స్థానిక కార్మికుల జీవనోపాధికి ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికైనా స్పందించి స్థానిక కార్మిక సంఘాలు నిర్ణయించిన ధరలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. బీఎస్ఆర్‌కేఎస్ నాయకులు జోజి, బాబు, శ్రీనివాస్, అనీల్, జగన్, సుధాకర్, రాజు, రమేశ్ ఉన్నారు.

మహా అన్నదానం



రఘునాథపల్లి/ పాలకుర్తిటౌన్ : రఘునాథపల్లి, పాలకుర్తి మండల కేంద్రాల్లో శుక్రవారం అమావాస్య సందర్భంగా ఆర్యవైశ్య, వాసవీ సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య కౌన్సిల్ సభ్యుడు పోకల శివకుమార్, సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జి సంతోష్‌కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఐవీఎఫ్ మండల అధ్యక్షుడు బిజ్జాల సోమన్న, అల్లాడి వాసవి, గందం వీరయ్య, ఓరుగంటి శంకర్, జోనల్ చైర్మన్ సోమేశ్వర్, ఉపేందర్, రవీందర్, లిరిల్‌కుమార్, భోజనాదం పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

జనగామ రూరల్: లింగాలగణపురం మండలం క్లోం గ్రామంలో మూడు సంవత్సరాలుగా డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎండీ అతియా సుల్తానా, కానుగంటి విజయ తిప్పారపు లావణ్య దుక్కిపాటి మేరీ, మేడ శోభ తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ చోరీ

దేవరుప్పుల: ట్రాక్టర్ ట్యాంకుల నుంచి డీజిల్ చోరీ జరిగిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గురువారం సాయత్రం మండల కేంద్రంలోని వాగు పక్కన ఉన్న దుర్గామాత ఆలయం వద్ద తాళ్లపల్లి నర్సయ్య, కారుపోతుల సతీష్, ఆకుల శ్రీనుకు చెందిన ట్రాక్టర్లలో పనుల నిమిత్తం డీజిల్ ట్యాంకు ఫుల్ చేసి ఉంచారు. కాగా, శుక్రవారం ఆ ట్రాక్టర్ల యజమానులు పనుల కోసం తీసుకెళ్లేందుకు యత్నించగా ఇంజన్ మొరాయించింది. దీంతో ట్రాక్టర్ ట్యాంకులు పరిశీలించగా ఖాళీ చేసి ఉండడమేగాక పైపులు కోసి కనిపించాయి. ఈ విషయమై బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

నియామకం

చిల్పూరు: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన సంది బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శిగా ఎడ్ల మల్లయ్య నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, మోకాటి బాబురావు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను గుర్తించి ఉద్యమ ఫోరంలో అవకాశం వచ్చేలా కృషి చేసిన బాబురావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వర్షానికి తడిసిన ధాన్యం

బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం తూకం వేసి తరలించకపోవడంతో నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

హర్షం

జనగామ రూరల్: ప్రభుత్వం విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడంపై పెంబర్తి ఎంజేపీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞత

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల : రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం లక్ష్మక్కపల్లిలో సొసైటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌కు అనుగుణంగా హామీలను అమలు చేస్తూ రైతులను రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, సన్నధాన్యానికి రూ.500 బోనస్ కూడా అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సోమరాములు, డైరెక్టర్లు తుకారాం, రమేష్, సంధ్యారాణి, సోమేష్, ఉప్పలయ్య, ఎండీ నరేష్‌యాదవ్, ఏఓ విజయ్‌రెడ్డి, సురేష్‌నాయక్, రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గిర్నితండా చౌరస్తాలోని ఠానునాయక్ విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే అసంపూర్తి డబుల్‌బెడ్రూం ఇళ్లను పరిశీలించారు. గ్రామానికి సంబంధించి సమస్యలు పరిష్కరించాలని బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం ఇవ్వగా ఆమె సానుకూలంగా స్పందించారు.

సంక్షిప్త సమాచారం

తెలిపారు. కార్యక్రమంలో స్వేత, లావణ్య, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దేవరుప్పుల: రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పొందిన మాధాపురానికి చెందిన పందెబోయిన మల్లేష్ కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధర్మపురానికి చెందిన దొపాటి అనిల్‌ను పరామర్శించారు. అలాగే చిన్నమడూరులో బీఆర్ఎస్ యువజన నాయకుడు కాముని నర్సింహస్వామి తల్లి లలిత మృతి చెందగా ఆమె మృతదేహానికి బీఆర్ఎస్ మండల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి, దయాకర్, రవి, రామ్‌సింగ్, సోమన్న, గండిపెల్లి యాకన్న తదితరులు ఉన్నారు.

గోవర్దనగిరిలో..

రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సంపతి నారాయణరెడ్డి గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విజయ్‌కుమార్, యాదగిరి, స్వామి, వెంకటయ్య, మల్లారెడ్డి, రమేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఫిర్యాదు



పాలకుర్తి: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలపై సిగ్నేచర్ స్టూడియోలో యాంకర్‌గా పని చేస్తున్న ఉపేందర్‌తో అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావుపై కేసులు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు ఎస్సైకి ఫిర్యాదు చేశారు. దయాకర్‌రావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, లావుడ్య భాస్కర్ అన్నారు. సేవాదళ్ రాష్ట్ర నాయకుడు గుగ్గిళ్ల ఆదినారాయణ, జలగం కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల కాంగ్రెస్ కార్యదర్శి బైరు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



జఫర్‌గఢ్: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తిమ్మాపురం, కోనాయిచలం, కూనూరు, రఘునాథపల్లె, గ్రామాల్లో రైతులు కల్లాల్లో నిలువ చేసిన ధాన్యాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు కోసిన పంటను కల్లాల్లోనే రాశులు పోసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యాదగిరి, గంగరాజు, శ్రీనివాస్, వెంకన్న, శ్రీకాంత్, మహేందర్, నాగరాజు, శంకర్, భరత్ పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



తరిగొప్పుల: దేశ ఐక్యత అసలైన స్వాతంత్ర్యం అని నమ్మి ఆచరణలో చూపించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండుగ కనుకయ్య, ఇంద్రారెడ్డి, మంద చంద్రయ్య, దాసు, పోషయ్య, ఎడ్ల నవీన్, జయరాజు, యాదగిరి, ప్రసాద్, మహేందర్, స్రుజన్ కుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నర్మెట: మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని అమ్మాపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాలు.. అమ్మాపురం గ్రామానికి చెందిన కుంటి వినయ్(22) గురువారం గడ్డి మందు తాగి చనిపోతున్నానని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు వినయ్‌ను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు శుక్రవారం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.